నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

ఆదివారం 17 డిసెంబర్ 2023 | SUNDAY, DECEMBER 17, 2023 | VIKARABAD | పేజీలు : 8 PAGES


## నేర రహిత సమాజమే ధ్యేయం



- డ్రగ్స్ వినియోగం, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలి
- విజిబుల్ పోలీసింగ్‌ను పెంచాలి
- సివిల్ తగాదాల్లో తలదూరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు
- రాచకొండ కొత్త సీపీగా సుధీర్‌బాబు బాధ్యతల స్వీకరణ
- పోలీస్ అధికారులతో నేరేడ్‌మెట్‌లో సమీక్షా సమావేశం

6



- అన్ని నియోజకవర్గాల్లో సమాన అభివృద్ధి
- వికారాబాద్ నుంచి మక్తల్ వరకు రైల్వే లైన్ మంజూరు చేయించుకున్నాం
- తెల్ల రేషన్‌కార్డు ఉన్న వారందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రూ.10 లక్షల ఆరోగ్య శ్రీ వర్తింపు
- అసెంబ్లీలో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి

6

## జోన్ మార్పుతో ఉద్యోగావకాశాలు

వికారాబాద్ జిల్లాను ఎక్కడో ఉన్న జోగులాంబ జోన్‌లో వేశారని, చార్మినార్ జోన్‌లోకి మార్చడం వల్ల ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. అన్ని నియోజకవర్గాలను సమానంగా అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని పేర్కొన్నారు. తాము ప్రతిపక్షంలో ఉండి వికారాబాద్ నుంచి పరిగి, కొడంగల్ నియోజకవర్గాల మీదుగా మక్తల్ వరకు రైల్వేలైన్ మంజూరు చేయించుకున్నామన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న వారందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ సరఫరా చేస్తామని, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 లక్షల వరకు ఆరోగ్య శ్రీని వర్తింపజేస్తామన్నారు. హైదరాబాద్ నుంచి బీజాపూర్ వరకు వయా పరిగి, కొడంగల్ మీదుగా జాతీయ రహదారి ఏర్పాటు చేయాలని, అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు పనులు పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు.

– పరిగి, డిసెంబర్ 16



## మిల్లర్ల ఇష్టారాజ్యం..

- రెండేండ్లుగా క్లియర్‌కాని సీఎంఆర్ రైస్
- మిల్లర్ల నుంచి రావాల్సిన బియ్యం 95,162 మెట్రిక్ టన్నులు
- అధికంగా పెండింగ్‌లో గత వానకాలం, యాసంగి బియ్యం
- గడువు ముగిసినా ఇప్పటికీ స్పందన కరువు
- మిల్లర్లపై చర్యలు తీసుకోని పౌరసరఫరాల శాఖ అధికారులు
- గతంలో జరిమానా విధించినా మారని మిల్లర్ల తీరు

7

మిల్లర్ల అక్రమ దందా ఇష్టారాజ్యంగా సాగుతున్నది. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కింద పౌరసరఫరాల శాఖ ఇచ్చిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇంత తతంగం జరుగుతున్నా.. పౌర సరఫరాల శాఖ అధికారులు మాత్రం మిల్లర్లపై చర్యలు తీసుకోవడం లేదు. వికారాబాద్ జిల్లావ్యాప్తంగా మిల్లర్ల నుంచి కస్టమ్ మిల్లింగ్ రైస్ కింద ఇచ్చిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి 95,162 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్‌ను తిరిగివ్వాల్సి ఉన్నది. కానీ రెండేండ్లుగా మిల్లర్లు తీసుకున్న ధాన్యానికి సంబంధించి ఇప్పటివరకు పెండింగ్‌లోనే ఉంచుతూ స్పందించడం లేదు. ధాన్యం ఇచ్చిన 15 రోజుల్లోగా సీఎంఆర్ రైస్ తిరిగివ్వాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నా అవి కాగితాలకే పరిమితమయ్యాయి. నిర్లక్ష్యం వహించిన మిల్లర్లపై గతంలో జరిమానా విధించినా తీరుమారలేదని అధికారులు వివరిస్తున్నారు.

– వికారాబాద్, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ)





## మత్స్య సిరులు

- ఏ గ్రామంలో చూసినా చేపల రాశులే..
- మత్స్యకారులకు చేతి నిండా పని
- రంగారెడ్డి జిల్లాలో పెరిగిన చేపల ఉత్పత్తి
- ఈ ఏడాదిలో కోటీ 63 లక్షల చేప పిల్లల పంపిణీ
- మత్స్యకారుల కుటుంబాల్లో వెల్లివిరుస్తున్న ఆనందం

8

మత్స్యకారులకు సిరుల పంట పండుతున్నది. రంగారెడ్డి జిల్లాలోని ప్రతి గ్రామంలోని చెరువుల వద్ద కుప్పలుకుప్పలుగా చేపల రాశులు కనిపిస్తున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం మిషన్‌కాకతీయ పథకంతో చేపట్టిన చెరువులు, కుంటల మరమ్మతులతో పాటు వర్షాలు సమృద్ధిగా కురువడంతో చెరువులు జలకళను సంతరించుకున్నాయి. మత్స్యకారుల ఉపాధి కోసం సుమారు రూ.కోటీ 17 లక్షలను వెచ్చించి జిల్లాలోని 801 చెరువుల్లో వంద శాతం సబ్సిడీ కింద ఈ ఏడాది కోటీ 63 లక్షల చేప పిల్లలను చెరువుల్లో వదిలింది. ప్రస్తుతం అవి 5 నుంచి 6 కిలోల వరకు పెరిగి పెద్దవయ్యాయి. దీంతో మత్స్యకారులకు చేతినిండా పని దొరుకుతున్నది. ఆదివారం అయితే చాలు చేపలు కొనేందుకు వచ్చిన జనంతో చెరువుల వద్ద సందడి వాతావరణం నెలకొంటున్నది. ఇబ్రహీంపట్నం, రావిరాల, ఇంద్రాసాగర్, తుర్కయాంజాల్‌లోని మాసబ్‌చెరువులోని చేపలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నది. గత ప్రభుత్వం అందించిన సహకారంతో చేపల ఉత్పత్తి పెరిగి సిరుల పంట పండుతుండడంతో మత్స్యకారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తున్నది.

– ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16